## క్లుప్తంగా

### స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీదే విజయం



మాచారెడ్డి : వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీదే విజయమని ఆ పార్టీ జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు పాన్నాల వెంకట్‌రెడ్డి అన్నారు. శనివారం పాల్వంచ మండల కేంద్రంలో నిర్వహించిన బీజేపీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో బీజేపీ పాల్వంచ మండలశాఖ అధ్యక్షుడు అనిల్, జిల్లా ఉపాధ్యక్షుడు తోట బాల్‌రాజు, నేతలు శ్రీనివాస్‌గౌడ్ తదితరులున్నారు.

**లింగంపేటలో..**



లింగంపేట(ఎల్లారెడ్డి) : స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచులు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీల స్థానాలు అత్యధికంగా గెలుపొంది బీజేపీ జెండా ఎగురేయాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి లింగారావు పిలుపునిచ్చారు. శనివారం ఆయన లింగంపేట మండల కేంద్రంలోని రామాలయంలో మండల కార్యవర్గ సమావేశంలో మాట్లాడారు. నాయకులు, కార్యకర్తలు ప్రజలకు చేరువై కేంద్రం ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో రవీందర్‌రావు, బాపిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మాసుల శ్రీనివాస్, దత్తురాం తదితరులున్నారు.

### మద్నూర్ ఎస్సైగా విజయ్ కొండ



మద్నూర్(జుక్కల్) : మద్నూర్ నూతన ఎస్సైగా విజయ్‌కొండ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల కోసం ప్రజలు సహకరించాలని ఎస్సై కోరారు. మద్నూర్ మండలం మహారాష్ట్రకు సరిహద్దులో ఉండడంతో గ్రామాల్లో ఎవరైనా కొత్త వ్యక్తులు అనుమానంగా కనబడితే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.

### విద్యార్థులకు బ్యాగుల పంపిణీ



భిక్కనూరు : మండలంలోని తిప్పాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పదోతరగతి విద్యార్థులకు గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో చదువుతున్న చిన్నారులకు శనివారం స్కూల్ బ్యాగులను 'మేము..మీ కోసం' ఫౌండేషన్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. దాత పప్పుల శ్రీకాంత్ సహకారంలో ఫౌండేషన్ వారు బ్యాగులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు నరేష్, రాము, లక్ష్మన్. మహేష్, యాదవ్, రజనీకాంత్, ప్రభు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

### పీఆర్టీయూ కమిటీ ఎన్నిక



పెద్దకొడప్‌గల్(జుక్కల్) : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఏర్పాటు చేసిన మండల పీఆర్టీయూ సర్వసాధారణ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షుడు దామోదర్ రెడ్డి తెలిపారు. మండల అధ్యక్షుడిగా జగదీష్, ప్రధాన కార్యదర్శిగా కిషోర్, అసోసియేట్ అధ్యక్షుడిగా యాదవ్, ఉపాధ్యక్షురాలుగా ఎస్ రజని, సహాయ కార్యదర్శిగా బీ సుందర్‌లు ఎన్నికయ్యారు. జిల్లా పీఆర్టీయూ కార్యదర్శి కుశాల్, మండల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

### గుంతల పూడ్చివేత



ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): ఎల్లారెడ్డి పట్టణంలోని 7వ వార్డులో సొసైటీ వైస్ చైర్మన్ ప్రశాంత్‌గౌడ్ తన సొంత ఖర్చులతో కల్వర్టుకు రోడ్డు మధ్యలో ఏర్పడిన గుంతలను పూడ్చి వేశారు. 7వ వార్డులోని పలు కల్వర్టు మధ్య రోడ్డుకు గ్యాప్ ఉండడంతో కాలనీ వాసులకు రాక పోకలకు ఇబ్బందులు కలగడంతో ఆయన గుంత పూడ్చివేయించగా కాలనీవాసులు అభినందించారు.



నిజాంసాగర్‌లో పాల్గొన్న డీఎల్పీవో నాగరాజు, ఔతదితరులు



సదాశివనగర్‌లో మాట్లాడుతున్న సతీశ్‌యాదవ్



తాడ్వాయిలో మాట్లాడుతున్న రాజారాం



నాగిరెడ్డిపేటలో మాట్లాడుతున్న వీరాస్వామి



ఎల్లారెడ్డిలో మాట్లాడుతున్న ప్రకాశ్



నస్రుల్లాబాద్‌లో మాట్లాడుతున్న దయానంద్

# పల్లెలను పరిశుభ్రం చేయాలి

'స్వచ్ఛదనం..పచ్చదనం' కార్యక్రమంలో ప్రతిఒక్కరూ పాల్గొనేలా చూడాలని ఉన్నతాధికారులు సూచించారు. శనివారం మండలాల్లో, గ్రామాల్లో సిబ్బందితో సమావేశాలు నిర్వహించారు. సోమవారం నుంచి వరసగా ఐదు రోజుల్లో పారిశుధ్యం, వైద్యసేవలు, తాగునీటి ట్యాంకుల శుభ్రత, మొక్కలు నాటడం వంటి కార్యక్రమాలు పకడ్బందీగా చేయాలన్నారు. – సాక్షి నెట్‌వర్క్



లింగంపేటలో మాట్లాడుతున్న జిల్లా విద్యాశాఖ అధికారి రాజు



బీర్కూర్‌లో మాట్లాడుతున్న భానుప్రకాశ్



బీబీపేటలో మాట్లాడుతున్న పూర్ణచంద్రోదయ కుమార్



బాన్సువాడ రూరల్‌లో మాట్లాడుతున్న రాథోడ్



మద్నూర్‌లో మాట్లాడుతున్న వెంకటనర్సయ్య



దోమకొండలో మాట్లాడుతున్న భాగ్యలక్ష్మి



రాజంపేటలో మాట్లాడుతున్న అపర్ణ

# తాగునీటి కోసం కేంద్ర నిధులు

బాన్సువాడ : మున్సిపాలిటీ పరిధిలో తాగునీటి సౌకర్యం కోసం కేంద్ర ప్రభుత్వం అమృత్ 2.0 పథకం ద్వారా నిధులు మంజురు చేసిందని బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ గుడుగుట్ల శ్రీనివాస్ అన్నారు. శనివారం బాన్సువాడలో బీజేపీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అమృత్ 2.0 పథకంలో భాగంగా బాన్సువాడ మున్సిపాలిటీకి రూ.52 కోట్లు మంజురు చేసిందన్నారు. తాగునీటి వసతులు లేని కాలనీలను గుర్తించి ఆయా కాలనీల్లో తాగునీటి సౌకర్యం కల్పించాలని మున్సిపల్ అధికారులను కోరారు. బాన్సువాడకు రూ.52 కోట్లు మంజురు చేసిన పీఎం మోడీకి ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో బీజేపీ నాయకులు శంకర్‌గౌడ్, కోనాల గంగారెడ్డి, ప్రసాద్ తదితరులున్నారు.




మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

### అక్షర పాఠశాలలో బోనాలు



కామారెడ్డి అర్బన్ : ఆషాఢమాసం సందర్భంగా స్థానిక విద్యానగర్ అక్షర ఉన్నత పాఠశాలలో శనివారం ఘనంగా బోనాల ఉత్సవం నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు సాంప్రదాయ దుస్తుల్లో బోనాలను డప్పు చప్పుళ్లు, పోతరాజు వేషధారణ, విన్యాసాలతో ఊరేగింపుగా తీసుకుపోయి అమ్మవారికి సమర్పించారు. అక్షర విద్యాసంస్థల చైర్మన్ వెదిరె అశోక్‌రెడ్డి, కరస్పాండెంట్ శ్రీపతి లోకేష్‌రెడ్డి, ప్రిన్సిపాల్ సంగీతారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### కుక్కల నుంచి కాపాడండి



భిక్కనూరు : మండలంలో కుక్కల బెడద నుంచి ప్రజలను రక్షించాలని కోరుతూ భిక్కనూరు బీజేపీ ఆధ్వర్యంలో నేతలు ఇన్‌చార్జి ఎంపీడీవో రాజ్‌కిరణ్ రెడ్డికి శనివారం వినతిపత్రం అందజేశారు. మండలంలోని అన్ని గ్రామాల్లో కుక్కల బెడద తీవ్రంగా ఉందని ప్రజలపై కుక్కలు దాడులు చేస్తూ గాయపరుస్తున్నాయని వెంటనే కుక్కల బెడద నుంచి కాపాడాలని కోరారు. పారిశుధ్య పనులను చక్కదిద్దాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షుడు ఉప్పరి రమేష్, ఉపాధ్యక్షులు నాగార్తి నరేందర్‌రెడ్డి, మహిళా మోర్చా మండలాధ్యక్షురాలు మాలే లక్ష్మి,నేతలు సందుగారి జైపాల్‌రెడ్డి, తిరుమలేష్,శ్రీనివాస్‌రెడ్డి తదితరులున్నారు.

## సన్మానం..

**ఎస్సైకి సన్మానం**



రాజంపేట : రాజంపేట మండల ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై పుష్పరాజ్‌ను రాజంపేట మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్ర ప్రణీత్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఎస్సైని శాలువాతో సత్కరించి పుష్ప గుచ్ఛం అందజేశారు. మండల ఉపాధ్యక్షులు మాశెట్టి శ్రీధర్, బన్సీలాల్ నాయక్, సెక్రటరీ సంజీవ రెడ్డి తదితరులున్నారు.

**ఫార్మసిస్ట్‌కు..**



పెద్దకొడప్‌గల్(జుక్కల్) : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహించిన ఫార్మసిస్ట్ సంగమేశ్వర్ గౌడ్‌ను సన్మానించారు. 11ఏళ్ల పాటు విధులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీఎంపీ డాక్టర్లు నారాయణ, పండరి, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

**ఏఎన్‌ఎంకు..**

భిక్కనూరు : మండలంలోని పెద్దమల్లారెడ్డి గ్రామం నుంచి రాజంపేట పీహెచ్‌సీ బదిలీపై వెళ్తున్న ఏఎన్‌ఎం సుజాతను శనివారం గ్రామంలో సన్మానించారు. ఆమె ఐదేళ్లుగా ప్రజలందరికీ అందుబాటులో ఉండి సేవలు అందజేసిందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యుడు కోడూరి సాయగౌడ్‌తో పాటు పలువురు మహిళ సంఘాల నేతలు నాయకులు పాల్గొన్నారు.



**అటవీశాఖ అధికారికి..**



నిజాంసాగర్(జుక్కల్) : మహమ్మద్ నగర్ మండలంలోని సింగితం గ్రామంలో శనివారం అటవీశాఖ అధికారి శ్రీనివాస్‌ను గ్రామస్తులు సన్మానించారు. సింగితం గ్రామ బీట్ అధికారిగా శ్రీనివాస్ అందించిన సేవలను గ్రామస్తులు కొనియాడారు. గ్రామ పెద్దలు శంకర్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

**ఉపాధ్యాయుడికి..**



పెద్దకొడప్‌గల్(జుక్కల్) : మండలంలోని వడ్లం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహించిన ఉపాధ్యాయులు రామాంజనేయులు బదిలీపై వెళ్లడంతో వారికి తోటి ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు.

## సంక్షిప్తం

**వాహనదారులు రాంగ్‌రూట్‌లో వెళ్లొద్దు**

ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి) : వాహనదారులు రాంగ్‌రూట్‌లో వెళ్లరాదని ఎస్సై మహేశ్ అన్నారు. శనివారం పట్టణంలోని కల్యాణి చౌరస్తాలో బోర్డులను ఏర్పాటు చేశారు. రాంగ్‌రూట్‌లో వెళ్లిన వారికి జరిమానాలు విధిస్తామన్నారు. రాంగ్‌రూట్‌లో నడపడం వలన ప్రమాదాలు జరుగుతాయన్నారు.

**సైబర్‌క్రైం, షీటీంలపై అవగాహన**



తాడ్వాయి(ఎల్లారెడ్డి) : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం పోలీసు కళాబృందం ఆధ్వర్యంలో సైబర్‌క్రైం, షీటీంలపై అవగాహన కల్పించారు. రోడ్ సేఫ్టీ, హ్యూమన్ ట్రాఫిక్ తదితర వాటిపై వివరించారు. షీటీం 87126 86094, సైబర్‌నేరాల కోసం 1930 నంబరుకు కాల్‌చేయాలన్నారు. కళాబృందం సభ్యులు ప్రభాకర్, సాయిలు, శేషరావు, ఎంఈవో రామస్వామి పాల్గొన్నారు.

**కాలోజీవాడి వాసికి ప్రభుత్వ ఉద్యోగం**



తాడ్వాయి(ఎల్లారెడ్డి) : మండలంలోని కాలోజీవాడి గ్రామానికి చెందిన శ్రీకాంత్‌రెడ్డి అనే యువకుడు పంచాయతీరాజ్ శాఖలో ఏఈఈగా ఉద్యోగాన్ని సాధించారు. ఆరేపల్లిరాజిరెడ్డి, రాణమ్మ కుమారుడైన శ్రీకాంత్‌రెడ్డి మండలంలోని ఎర్రాపహాడ్ కార్యదర్శిగా పనిచేశాడు. అనంతరం కార్యదర్శి పోస్ట్‌ను వదులుకుని ఏఈఈ పోస్ట్‌కు ప్రిపేరై సాధించాడు.

**వాహనాల తనిఖీ**



పిట్లం(జుక్కల్) : పిట్లం–బాన్సువాడ రహదారిపై శనివారం పోలీసులు ముమ్మరంగా వాహనాలను తనిఖీ చేశారు. ఏఎస్సై లింబాద్రి మాట్లాడుతూ ఎస్సై ఆదేశాల మేరకు వాహనాలను తనిఖీ చేపట్టినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది సాయాగౌడ్, లాల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

**జీపీల ఏర్పాటుపై హర్షం**

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి) : జిల్లాలో నూతనంగా 9 జీపీల ఏర్పాటుపై నాగిరెడ్డిపేట మాజీ జెడ్పీటీసీ మనోహర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. నాగిరెడ్డిపేటలో విలేకరులతో మాట్లాడారు. జిల్లాలో నాగిరెడ్డిపేట మండలం చిన్న ఆత్మకూర్, కన్నారెడ్డిలను జీపీలుగా ఏర్పాటు చేయనున్నారన్నారు.

**నియామకం**



బాన్సువాడ : బీజేపీ గిరిజన మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా బానోత్ నరేష్ నియమితులయ్యారు. రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు నరేష్‌ను గిరిజన మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించారు.

**నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకుంటాం**

ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): ఎల్లారెడ్డి పట్టణంలో నీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే మదన్‌మోహన్ రావు సూచించారని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు వి నోద్‌గౌడ్ అన్నారు. ఆయన మేరకు పట్టణంలోని పలు కాలనీలలో బోరు బావులు వేయాల్సిన ప్రాంతాలను పరిశీలించారు.

# సీజనల్ వ్యాధులపై ఇంటింటా సర్వే

నిజాంసాగర్(జుక్కల్): మలేరియా, డైఫాయిడ్, డెంగ్యూ వంటి ప్రాణాంతకమైన వ్యాదులతో పాటు సీజనల్ వ్యాదులపై వైద్య ఆరోగ్య శాఖ అధికారులు అప్రమత్తం అయ్యారు. కుంటుంబాల వారిగా ఇంటింటా సీజనల్ వ్యాదులపై సర్వే చేస్తూ, రిజిష్టర్లల్లో నమోదు చేస్తున్నారు. నిజాంసాగర్, మహమ్మద్ నగర్ మండలాల్లోని అన్ని జీపీలు, గిరిజన తండాలు, అనుబంధ గ్రామాల్లో వైద్యారోగ్య శాఖ అధికారులు ఇంటింటికీ తిరుగుతూ సీజనల్ వ్యాధుల సర్వే చేపడుతున్నారు. దగ్గు, జలుబు, జ్వరంతో పాటు కాళ్లు, కీళ్ల నొప్పులు ఉన్న జ్వర పీడితుల వివరాలను సేకరిస్తున్నారు. మల్లూర్ గ్రామంలో చికున్ గున్యా ప్రభావం ఉందని, అలాగే ఒడ్డేపల్లి గ్రామానికి చెందిన ఓ బాలుడికి డెంగీ నిర్ధారణయ్యింది. దాంతో ఆయా గ్రామాల్లో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి వ్యాదుల నివారణకు చర్యలు తీసుకున్నారు.



మహమ్మద్ నగర్‌లో సర్వే నిర్వహిస్తున్న సిబ్బంది

### పాదయాత్రగా తిరుమలకు ఐదోసారి..



మద్నూర్(జుక్కల్) : మండల కేంద్రానికి చెందిన రంగపవార్ గణేష్ శనివారం పాదయాత్రతో తిరుమలకు బయలుదేరి వెళ్లాడు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో జండా బాలాజీ వద్ద ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతిఏడాది శ్రావణ మాసంలో తిరుమలలో వేంకటేశ్వరుడిని దర్శించుకోడానికి పాదయాత్రతో వెళ్తానని ఆయన పేర్కొన్నారు. మద్నూర్ నుండి 800 కి.మీ నడిచి వెళ్తానని 20 రోజుల్లో తిరుమలకు చేరుకుంటానన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు సతీష్, నాగ్‌నాథ్, కైలాష్, మోగేశ్ ఉన్నారు.

### న్యాయసేవలను వినియోగించుకోవాలి



సదాశివనగర్(ఎల్లారెడ్డి) : న్యాయ సేవలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా జడ్జి, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ డాక్టర్ సీహెచ్ వీఆర్ఆర్ వరప్రసాద్ అన్నారు. శనివారం మండలంలోని మర్కల్ స్టేజీ వద్ద ఉన్న మహిళ గురుకుల కళాశాలలో న్యాయ చైతన్య సదస్సు నిర్వహించారు. న్యాయ సేవాధికార సంస్థ సేవలను, రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రాధాన్యతను వివరించారు. ఈ న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి నాగరాణి, వైస్ ప్రిన్సిపాల్ ఉదయిని, శ్రావణి, పాల్గొన్నారు.

### ఆర్వో ప్లాంట్ బహూకరణ



కామారెడ్డి అర్బన్ : కామారెడ్డి సీఎస్ఐ హైస్కూల్ 1996–97 బ్యాచ్ పదోతరగతి విద్యార్థులు తమ పాఠశాలకు ఆర్వో ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్‌ను విరాళంగా అందజేశారు. శనివారం స్థానిక చర్చి గురువు జోసెఫ్‌కిషోర్ ఈ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. పాఠశాల హెడ్‌మాస్టర్ ఎం ఆమోస్, విశ్రాంత ఉపాధ్యాయులు రత్న వరలక్ష్మి, ఇమ్మానియల్, బాలచంద్రం, పూర్వ విద్యార్థులు విఘ్నేశ్వర్, రాజుపాటిల్, శశికుమార్, ధర్మపురి, అరుణ, లక్ష్మి, తిరుపతమ్మ, రాజిరెడ్డి, రమేశ్ తదితరులున్నారు.

### విద్యుత్ ప్రమాదాలు జరగకుండా చూడాలి



బీబీపేట : వర్షాకాలంలో విద్యుత్‌ప్రమాదాలు జరగకుండా రైతులు జాగ్రత్తలు పాటించాలని విద్యుత్‌శాఖ ఏఈ దివ్యగాయత్రి అన్నారు. రైతు పొలం బాట కార్యక్రమంలో ట్రాన్స్‌ఫార్మర్ ఉన్న రైతులతో సమావేశమయ్యారు. కెపాసిటర్ పెట్టుకుంటే మోటార్‌కు కలిగే లాభాలను వివరించారు. లైన్‌మన్‌కు చెప్పకుండా ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఎలాంటి మరమ్మతులు చేయవద్దన్నారు.

### ఉపాధ్యాయులకు సర్వేపై శిక్షణ



పిట్లం(జుక్కల్) : మండలంలోని రాంపూర్ గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాంప్లెక్స్‌లో శనివారం పిట్లం, పెద్ద కొడప్‌గల్, నిజాంసాగర్ మండలాలకు చెందిన భౌతిక రసాయన శాస్త్రం బోధించే ఉపాధ్యాయులకు ప్రాథమికోన్నత స్థాయి భౌతిక రసాయన శాస్త్రం సమావేశం కార్యక్రమం నిర్వహించారు. వారికి రిసోర్స్‌పర్సన్లు రామకృష్ణ, జోసఫ్ నేషనల్ అచీవ్‌మెంట్ సర్వేపై శిక్షణనిచ్చారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్‌ఎం శ్రీలత, ఉపాధ్యాయులు స్వరూప, అరుణ, సుగుణ తదితరులున్నారు.

### త్వరలో ఆర్యవైశ్య నిత్యాన్నదాన సత్రం ఎన్నికలు



కామారెడ్డి అర్బన్: రామారెడ్డి ఇస్సన్నపల్లి శ్రీకాల భైరవస్వామి క్షేత్ర ఆర్యవైశ్య నిత్యాన్నదాన సత్రం నిర్వహక కమిటీ అధ్యక్ష ఎన్నిక విషయంలో తలెత్తిన వివాదం ముగిసిందని కామారెడ్డికి చెందిన వ్యాపారి వలిపిశెట్టి లక్ష్మిరాజం తెలిపారు. రెండు నెలల్లోగా సత్రం ఎన్నికలను జిల్లా రిజిస్ట్రార్ నిర్వహిస్తారని, కొత్త కమిటీ ఏర్పాటు అయ్యే వరకు శ్రావణ మాసం నిత్యాన్నదానం కోసం వైశ్యులు ఎవరు విరాళాలు ఇవ్వరాదని లక్ష్మీరాజం విజ్ఞప్తి చేశారు.

# తల్లీబిడ్డకు పౌష్టికాహారం అందించాలి



బీబీపేటలో అవగాహన కల్పిస్తున్న అధికారులు



అచ్చంపేటలో మాట్లాడుతున్న లక్ష్మి

తల్లీబిడ్డకు క్రమం తప్పకుండా పౌష్టికాహారం అందించాలని అధికారులు పేర్కొన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా శనివారం ఆయా అంగన్‌వాడీల్లో వారు మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు శ్రేష్టమైనవన్నారు. ముర్రుపాలతో పిల్లలు ఆరోగ్యంగా ఉంటారన్నారు. – సాక్షి నెట్‌వర్క్

నస్రుల్లాబాద్‌లో మాట్లాడుతున్న దయానంద్

పద్మాజీవాడిలో మాట్లాడుతున్న జ్యోతి